**AIDS** info net www.aidsinfonet.org

SAATHII

# క్రిప్టోస్పోరిడయాసిస్

## CRYPTOSPORIDIOSIS

**Fact Sheet No. - 502**

### క్రిప్టో స్పోరిడయాసిస్ అనగా ఏమి?

వేరొక జంతువు శరీరమును ఆశ్రయించి బ్రతికే క్రిప్టోస్పోరిడియమ్ క్రిమి కారణంగా వ్చే సంక్రమణము క్రిప్టో స్పోరిడైయాసిస్. ఇది వేరొక జీవినుండి పోషక పదార్థము (ఆహారం) తీసుకుంటుంది. మీకు ఈ సంక్రమణం ఉన్నప్పుడు మీ శరీరం దానికి క్రిప్టొడయేరియా కారణంగా ప్రేగులకు క్రిప్టో తేలికగా వ్యాపిస్తుంది, అశుభ్రమైన ఆహారం లేక నీరు వలన కాని లేక సంక్రమణం ఉన్న వ్యక్తి లేక జంతువుతో ప్రత్యక్ష సంబంధం ఉన్నప్పుడు. 15% నుండి 20% వరకు ఎయిడ్స్ ఉన్న వారికి క్రిప్టో సంక్రమణం ఉంటుంది. కొందరికి మాత్రమే ఇది ప్రమాదకరమైన వ్యాధిగా ఉంటుంది.

విరోచనాలు, చాలా కాలంగా అనారోగ్యంగా ఉండటం, వాంతులు మరియు పొట్ట నొప్పి లాంటివి కల్గుతాయి క్రిప్టో వలన బలిష్టమైన రోగ నిరోధక శక్తి కల వ్యక్తులలో ఈ లక్షణాలు ఒక వారం కన్నా ఎక్కువ రోజులు ఉండవు. (544 పత్రం చూడండి) బలహీనమైన రోగ నిరోధక శక్తి ఉన్న వ్యక్తులలో ఈ లక్షణాలు చాలా కాలం ఉంటాయి. 200 కన్నా తక్కువగా సిడి4 సంఖ్య ఉన్న వ్యక్తులలో ఇలా జరుగుతుంది.(124 సమాచారం పత్రం చూడవలెను అధిక సమాచారం కొరకు) హెచ్.ఐ.వి రోగులలో క్రిప్టో 4 వారాలు ఉంటుంది. ఎయిడ్స్ రోగులలో 4 వారాల కన్నా ఎక్కువ కాలం ఉంటుంది అని రోగ నిరోధక సంస్థ వారు వెల్లడిచేసిన మార్గదర్శక సూత్రాలు చెప్తున్నాయి.

విరోచనాల వలన శరీరంకి పోషక ఆహారం సమతుల్యంగా అందదు ఈ పరిస్థితి చాలాకాలం కొనసాగినట్లయితే బరువు కూడా తగ్గిపోతారు.

అనేక రకాల వ్యాధులలో ఇలాంటి లక్షణాలు కన్పిస్తాయి. కనుక ఫలానా వ్యాధి అని నిర్ధారించుటకు విరోచన పరీక్షలు జరుపుతారు. ఈ పరీక్షలలో ఏపరాన్న జీవి వున్నది మరియు వాటి గ్రుడ్లు గురించి పరీక్షలు జరుపుతారు. ఈ పరీక్షలను 'ఒ' మరియు 'ఆ' లేదా 'ఓవా' మరియు పారాసైట్ (పరాన్నజీవి) పరీక్ష అంటారు.

### క్రిప్టోని అరికట్టవచ్చునా

క్రిప్టోని నిరోధించేదానికి ప్రత్యేకమైన మందులు లేవు. పరిశుభ్రతపాటించటమే దీనికి మార్గం. మానవుల, మరియు జంతు సంబంధిత వ్యర్థ పదార్థములకు దూరంగా ఉండాలి. కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత మట్టి పనులు చేసిన తరువాత, పిల్లల లంగోటా మార్చిన తరువాత, మాసిన బట్టలు ముట్టుకున్న తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకొనవలెను. ఈ చెరువులలో నదులలో ఈత

కొట్టేటప్పుడు నీరు మింగరాదు. ఎందువలన అంటే మనుషుల, జంతువుల వ్యర్థ పదార్థాలతో ఆనీరు, కలుషితమై ఉంటుంది. మరియు ఆ నీటిలో క్రిప్టో లాంటి చాలా రకాల పరాన్న జీవులు వుంటాయి. నీటిలోని ఆలు చిప్పలలో కూడా ఈ క్రిప్టో ఉంటుంది.

కొన్ని దేశ, విదేశాలలో మున్సిపాలిటీ పంపించే త్రాగు నీరు కూడా క్రిప్టోతో కలుషితమై ఉంటుంది. అటువంటి పరిస్థితులలో సిడి4 సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు హెచ్.ఐ.వి. రోగులు పాటించవలసిన **కొన్ని సూత్రాలు:**

1. త్రాగుటకు మరియు వంటకు వాడే నీటిని మరగపెట్టాలి.

2. మరగ పెట్టిన నీటిని మాత్రమే త్రాగవలెను. (మరింత సమాచారం కొరకు....)

**క్రిప్టోకి చెయ్యవలసిన వైద్యం**

క్రిప్టోకి వైద్యంలేదు. అయినప్పటికి యాంటిరిట్రోవైరల్ వైద్యం క్రిప్టో యొక్క తీవ్రతను మరియు లక్షణాలను పూర్తిగా తగ్గిస్తుంది. పిల్లకు మరియు పెద్దలకు నిటాజోత్సానైడ్ (Nitayoseanide) అనే మందును క్రిప్టో వైద్యానికి వాడతారు. ఇది ఎ.ఆర్.టి.తో కలిపి వాడతారు. క్రిప్టో సంక్రమణమును మాత్రం అరికట్టలేరు. క్రిప్టోవలన కలిగే విరోచనాలు అరి కట్టడానికి ఇతర మార్గాలు ఉన్నాయి. అందులో Imodium, Kaopectate, Pepto Bismol (bismuth Subsalicycate) (tincture) గసగసాల మిశ్రమము మరియు మెంతులు విరోచనాలు అరికట్టుకు పనిచేస్తాయి.

విరోచనాలు ఉన్నప్పుడు ద్రవ పదార్థాలు బాగా ఎక్కువగా తీసుకోవాలి, అప్పుడే శరీరంలోని నీరు ఇంకిపోదు.

శరీరంలో నుండి విరోచనాల వలన ఆవిరి అయిన ఉప్పు పదార్థాలను కూడా మరల శరీరానికి అందించవలెను, కొబ్బరి నీరు లేదా చక్కెర ఉప్పు కలిపిన నీరు శరీంకి అందించవలెను.

**ముగింపు సమాచారం :** క్రిప్టోస్పోరోడియం అతి సాధారణంగా కన్పించే పరాన్నజీవి. ఇది మనుషులలోను, జంతువులలోను, మట్టిలోను, నీటిలోనే ఉంటాయి. ఇది చాలా సులువుగా వ్యాపిస్తుంది.

శక్తివతమైన రోగ నిరోధక శక్తి ఉన్న వారిలో క్రిప్టో వలన ఒకవారం పాటు మాత్రమే విరోచనాలు, కడుపునొప్పి వస్తాయి. సిడి4 సంఖ్య 200 కన్నా తక్కువగా ఉన్న రోగులలో చాలా కాలం విరోచనాలు కొనసాగుతాయి.

పరిశుభ్రత పాటించుట, ప్రతిసారి చేతులు కడుగుకొనుట వలన మాత్రమే క్రిప్టోని అరికట్టవచ్చు. మంచినీరు కలుషితమై ఉన్నట్లయితే మరగపెట్టి వడపోసిన నీరు మాత్రమే త్రాగుటకు వంటకి వాడవలెను. యాంటీ రిట్రోవెల్ వైద్యం ఒక్కటే దీనికి సరి అయిన వైద్యం చిరకాలం ఉండే విరోచనాలు అదుపులో వుంచుటకు ప్రయత్నించుట వలన శరీరం తీవ్ర అనారోగ్యం పాలుకాకుండా కాపాడుకోవచ్చును.